05 . 11. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 156 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



మణిపూర్ లోని ఇంపాల్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ మణిపూర్ జనరల్ సెక్రటరీ శరత్ కుమార్ సింగ్.
మణిపూర్ వెలుతురు నవంబర్ 04:

## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

**డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ**



**హైదరాబాద్, నవంబర్ 4(వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ

## సిఎంతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం భేటీ



**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ అయింది. తెలంగాణలో

# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

## చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్

## రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్





**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):** జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ



## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ

### ఒక్క అవకాశం ఇస్తే
## తెలంగాణ సర్వానాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**





## శిక్షణలో రాటు తేలండి.. చట్టంపై పట్టు సాధించండి..

- ఎక్సైజ్ అకాడమీలో ఏఈఎస్‌లు, ఎస్సైలకు శిక్షణ ప్రారంభం - మంత్రి జూపల్లి



**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 4:** ఉన్నత చదువులు చదివి, కష్టపడి గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మీరు, ఇప్పుడు ఎక్సైజ్ శిక్షణలోనూ రాటుదేలాలి.. ఎక్సైజ్ చట్టంపై పట్టు సాధించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

## ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా హైదరాబాద్


**రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్"**

**"డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



### బీహార్‌లోనూ
## ఉచిత పథకాల వెల్లువ

- సంక్రాంతి కానుకగా మహిళల ఖాతాల్లో 30వేలు జమ
- మద్దతు ధరలకు అదనంగా 300,400 చెల్లింపులు
- సొంతూరికి 70 కి.మీ దూరంలోనే ఉద్యోగుల బదిలీలు
- మీడియా సమావేశంలో ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్



**పాట్నా,నవంబర్4( వెలుతురు):** బీహార్ ఎన్నికల తరుణంలో ఆర్‌జెడి నేత, మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన తేజస్వియాదవ్ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి గోధుమలకు ఎంఎస్‌పి ధర కంటే అదనపంగా క్వింటాలకు రూ. 300, 400 చొప్పున చెల్లించనున్నట్లు హామినిచ్చారు. మహిళల బ్యాంకు ఖాతాలో 30 వేల చొప్పున జమ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులు, టీచర్లు, ఆరోగ్య కార్యక్తల బదిలీలు వారి సొంత ఇంటికి 70 కిలోమీటర్లలోపే బదిలీలు ఉంటాయని ప్రకటించారు.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు.



## జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నిరుద్యోగులను నిండా ముంచారు
- జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**ఆదిలాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్



### మొంథా తుఫాన్‌తో
## రైతులకు తీరని నష్టం

- రైతులకు అందిన సాయంపై జగన్ ఆరా
- రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ
- సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది
- కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్

## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం

- పారిశ్రామిక అభివృద్ధికి అతి కీలకం
- వచ్చే నెలలోనే ట్రయల్ రన్ నిర్వహిస్తాం
- కేంద్రపౌరవిమానయాన మంత్రి రామ్మోహన్



# గ్రామీణ రహదారుకలు మహర్దశ

- సాస్కి నిధులతో రోడ్ల పునర్నిర్మాణం
- తక్షణమే పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్దరణ
- నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి
- అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్



**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది.. సాస్కి.. పథకం కింద ఆంధప్రదేశ్‌కు రూ.2వేల కోట్లు మంజూరు చేశారు.. ఈ నిధులను వినియోగించి గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మిం చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ , గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ ఉండదు అని స్పష్టం చేశారు..రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు ప్రమాణాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నిర్మాణం

## సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

## సిఎంతో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం భేటీ

ఎడబ్ల్యూఎస్ కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎం తో ప్రతినిధి బృందం చర్చించింది. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం స్పష్టం చేసారు. సమావేశంలో డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు.

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

## ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారన్ని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్–1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరపున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు. లైబ్రరీలో కరెంట్ పోతే గంటల తరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం జనరేటర్ ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం

**విజయనగరం,నవంబర్ 4( వెలుతురు):**

ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం విమానాశ్రయం నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. విశాఖ అభివృద్ధిలో భోగాపురం కీలకం కానుందన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. మంగళవారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ పనులని రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగమాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఉత్తరాంధ్రా సంస్కృతికి ప్రతిబింభంగా భోగాపురం విమానాశ్రయ నిర్మాణాన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెలలో భోగాపురం విమానాశ్రయం నుంచి ట్రైయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. శ్రీకాకుళం, భోగాపురంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో వచ్చే నెలలో జరుగనున్న అంతర్జాతీయ సమ్మిట్‌లో భోగాపురం విమానాశ్రయ పరిసరాల్లో పలు పరిశ్రమల స్థాపనకు తగిన నివేదిక అందజేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ విమానాశ్రయంతో ఇక్కడ పారిశ్రామికంగా ఎంతగానో పురోగతి సాధిసతుందన్నారు.

# బీహార్‌లోనూ ఉచిత పథకాల వెల్లువ

ఇప్పటికే ఇంటికో ఉద్యోగం ప్రకటించిన తేజస్వీ ఎన్‌డిఎ కూటమిని దెబ్బతీసేందుకు అలవికాని హామీలు ఇస్తున్నారు. తాజాగా బిహార్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక హామీ ప్రకటించారు. మంగళవారం తేజస్వియాదవ్ పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇండియా కూటమి బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే 'మై–బహిన్ మాన్ యోజన'ను ప్రారంభిస్తామన్నారు. ఇందులోభాగంగా జనవరి 14న సంక్రాంతి రోజున రాష్ట్రంలోని మహిళలకు ఏడాదికి రూ.30వేలు కానుకగా అందచేస్తామని వెల్లడించారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం ఇటీవల అక్కడి మహిళలకు నవరాత్రి కానుకగా ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసిన నేపథ్యంలో తేజస్వీ ఈ ప్రకటన చేశారు. గత వారం ప్రతిపక్షాలు విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రకారం.. డిసెంబర్ 1 నుంచి మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయంగా రాబోయే ఐదేళ్లు ఒక్కో సంవత్సరానికి మొత్తం రూ.30,000 ఇస్తామని తేజస్వీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఏడాదికి గాను మహిళలకు రూ.30వేలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్ మహిళల కోరిక మేరకు ఏడాదికి చెల్లించే మొత్తం రూ.30 వేలను జనవరి 14న వారి ఖాతాలకు బదిలీ చేస్తామని తేజస్వీ తెలిపారు. కనీస మద్దతు ధర (ఓ÷ూఖ)తో పాటు బోనస్‌గా రైతులకు క్వింటాలు వరికి రూ.300, గోధుమలకు రూ.400 చెల్లిస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు వంటి అన్నిరకాల ప్రభుత్వ సిబ్బందికి వారి సొంత జిల్లాల నుంచి 70 కిలోమీటర్ల పరిధిలో నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా బిహార్ ఎన్నికల నేపథ్యంలో విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ ఇటీవల 'తేజస్వీ ప్రతిజ్ఞా ప్రణ్' పేరుతో తమ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అందులో తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర హామీలను అమలు చేస్తామని పేర్కొంది.. రైతులకు నీటి పారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తాము. మై బహీన్ మాన్ యోజన పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జనవరి 14వ తేదీకల్లా రూ. 30,000లు జమ చేస్తాం. ఇది సంవత్సరం మొత్తానికి వర్తిస్తుంది. నూతన సంవత్సరం, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా ముందుగానే నగదును జమ చేస్తాం.

నిత్యవసర ధరలు పెరిగిన ఈ సమయంలో.. ఈ డబ్బుతో వారికి కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. రాష్ట్రంలోని మా తల్లులు, సోదరీమణుల డిమాండ్ల మేరకే మా ప్రభుత్వం ఏర్పడుతుంది' అని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మహాగట్బంధన్ కట్టుబడి ఉందని తేజస్వి తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తల బదిలీలు వారి ఇంటి నుండి 70 కిలోమీటర్ల లోపే వారి బదిలీలు చేస్తాము. బదిలీల పోస్టింగ్‌లో కచ్చితంగా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. దీన్నే మ్యానిఫెస్టోలో కూడా ప్రస్తావించాము అని తేజస్వి అన్నారు.

# శిక్షణలో రాటు తేలండి.. చట్టంపై పట్టు సాధించండి..

పిలుపునిచ్చారు. మంగళవారం ఎక్సైజ్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్–1 ద్వారా ఎంపికైన ఏఈఎస్‌లు, గ్రూప్–2 ద్వారా ఎంపికైన 84 మంది ఎస్సైలకు శిక్షణ ప్రారంభమైంది.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, ఫ్యూరియస్ లిక్కర్ వంటి వాటిని అరికట్టడంలో ఎక్సైజ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలి. గత బ్యాచ్‌లకు లభించని ప్రత్యేక అవకాశంగా, ఈసారి మీకు వెపన్ ట్రైనింగ్‌ను కూడా ఇవ్వనున్నట్లు " తెలిపారు . శిక్షణలో ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి యాక్సలరీ ప్రమోషన్లు అందజేస్తామని



వెల్లడించారు. "తల్లిదండ్రుల కలలను వమ్ము చేయకుండా నిజాయితీగా పనిచేయండి" అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు మాట్లాడుతూ, "ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయాన్ని సమకూర్చే విభాగంగా కాకుండా, చట్ట అమలులో నైపుణ్యం(స్కిల్)పై దృష్టి పెట్టాలి" అన్నారు. కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకుంటూ డ్రగ్స్, ఫ్యూరియస్ లిక్కర్‌ను అరికట్టడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలి. శిక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలు, స్పోర్ట్స్ సదుపాయాలు కూడా కల్పిస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ జాయింట్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, రంగారెడ్డి డీసీ దశరథ్, ఏఈఎస్‌లు కృష్ణప్రియ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా హైదరాబాద్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:**

హైదరాబాద్ ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను



నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/ సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామీణ రహదారుకలు మహర్దశ

ప్రారంభమైన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ తప్పనిసరి.. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు జరిగినా, అవకతవకలు నమోదైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, బలమైన రహదారులు అందించడమే లక్ష్యమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. సాస్కి'పథకం ద్వారా నిధులను సద్వినియోగం చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజలకు 'సాస్కి' నిధుల ఫలాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ శాఖల అధికారులకి పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు రూ.2 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్. సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఆజ్ఞాపించారు. రోడ్ల నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ అధికారులు పరిశీలించాలని హుకుం జారీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో మరో ముందడుగు వేశామని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఏపీలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించడానికి కేంద్రప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చిందని వ్యాఖ్యానించారు. ఈ నిధులతో ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఈ క్రమంలో దెబ్బతిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీకి సాస్కి నిధులు సమకూరాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామని సూచించారు. ఈ నేపథ్యంలో సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉందని చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దని మార్గనిర్దేశర చేశారు పవన్. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదేనని హుకుం జారీ చేశారు. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియజేయాలని ఆదేశించారు. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలని ఆజ్ఞాపించారు. తాను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్లి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని.. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని హెచ్చరించారు,. ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయొచ్చు. పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎప్పటికప్పుడు ఏపీలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తున్నాం. సాస్కి నిధులు విడుదల చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# మంత్రి వైఖరితో అయోమయంలో ఆర్ అండ్ బి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:



ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవలి కాలంలో నేషనల్ సీఈ గా రిటర్డ్ అధికారి ధర్మ రెడ్డిని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో ప్రాజెక్టు హ్యాం లో రిటైర్డ్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డిని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు రిటైర్డ్ అధికారులు ఒకే సామజిక వర్గానికి చెందిన వారు కావడం తో మిగత అర్హత కలిగిన తీవ్రంగా వ్యతిరేకేకిస్తున్నారు. మంత్రి తన సామజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ మిగతా ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు భవనాల శాఖ మంత్రిగా అడ్మినిస్ట్రేషన్ పై దృష్టి పెట్టకుండా కేవలం కుల రాజకీయలు చేయడం పట్ల శాఖ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అనుకున్న స్థాయిలో సిబ్బంది లేరు. కొత్త రిక్రూట్మెంట్ లేదు. నిధులు లేవు. హెడ్ ఆఫీస్ మెంటనెన్స్ సరిగా లేక మహిళ ఉద్యోగులు విధులకు రావాలంటే భయపడుతున్నారు.గత కొద్దీ నెలలుగా ఆర్ అండ్ బి కార్యాలయంలో పరిశుద్ధం సరిగా లేక బాత్ రూమ్ లు భరించలేని దుర్వాసన వస్తున్నాయి. కంట్రాక్టర్లకు సమయానికి డబ్బులు రాకపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం మానేశారు. దింతో పరిశుద్ధ కార్మికులు ఎర్రమంజిల్ రావడం లేదు.వాసన భరించలేక ఈఎన్సి బయట కూర్చుని ఫైల్ల మీద సంతకాలు పెట్టె పరిస్థితి ఏర్పడింది. సీనియర్ మంత్రి అయ్యి ఉద్యోగులు , ప్రజల సమస్యల మీద దృష్టి పెట్టకుండ సమయం దొరికినప్పుడల్లా ఆయనకు ఆయనే సీనియర్ మంత్రిని అని చెప్పుకోవడం తప్ప డిపార్ట్మెంట్ కు చేసింది ఎం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి జేఈలను కదిలిస్తే తమ మంత్రి పై ఒంటి కాలిపై లేస్తున్నారట.రిటైర్డ్ ఉద్యోగులకు ఏక్టేన్షన్ లు ఇవ్వడం కాకుండ ముందు శాఖ మీద దృష్టి పెట్టాలంటున్నారు ఉద్యోగులు. మంత్రి సామజిక వర్గం అయితే చాలు క్షణాల్లో పనులు , పదవులు వచ్చేస్తున్నాయన్న అపవాదు నుండి బయటపడలంటున్నారు ఉద్యోగులు.

# ప్రజలకు చేరువగా వైద్య సేవలు

**- పల్లె దవఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**



ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 04:

పల్లె దవఖానాల ఏర్పాటుతో ప్రజలకు వైద్య సేవలు మరింతగా చేరువయ్యే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని 170 కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె దవఖానాను జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దవఖానాలోని వైద్య సేవలు, తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రూ.20 లక్షల రూపాయలతో ఈ పల్లె దవఖానాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పల్లె, బస్తీ దవఖానాల ఏర్పాటుతో ఆయా కాలనీలోనే వైద్య సేవలను అందించేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఈ దవఖానాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, బిజెపి నాయకులు స్వామి రెడ్డి.. తిరుమలేష్ ముకుందరావు తదితరులుపాల్గొన్నారు



- *తిమ్మాపూర్ బస్సు ట్రాక్టర్ ప్రమాదంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి*
- *మణిపూర్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి*
- *విషయం తెలిసిన వెంటనే కరీంనగర్ జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తిమ్మాపూర్ పోలీసులతో మాట్లాడిన బండి సంజయ్*
- *ప్రమాద ఘటనపై ఆరా తీసిన బండి సంజయ్*
- *క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరిన కేంద్ర మంత్రి*
- *రాష్ట్రంలో వరుస రోడ్డు ప్రమాదాలపట్ల బండి సంజయ్ ఆందోళన*
- *ప్రయాణీకుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన కేంద్ర మంత్రి*
- *ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మంచిదని సూచన*

మణిపూర్ వెలుతురు నవంబర్ 04:

# ఐఏఎస్ ల పై మానిటరింగ్ లేని సీఎస్

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. సంవత్సర కాలం పాటు సీఎస్ గా పని చేసిన రామ కృష్ణ రావు అడ్మినిస్ట్రేషన్ లో పెద్దగా చేసింది ఎం లేదన్న విమర్శలు ఉన్నాయి. కేవలం చీఫ్ సెక్రెటరీ హోదాలో ప్రోటోకాల్ ఎంజాయ్ చేశారే తప్ప ప్రజలకు ఉపయోగ పడే నిర్ణయాలు , పాలసీలు ప్రభుత్వానికి చెప్పిన పరిస్థితి లేదు. దీనికి తోడు సీఎస్ హోదాలో ఐఏఎస్ లతో సరిగా పనిచేయించుకోలేక పోయారన్న అపవాదు ఉంది.మరి ముఖ్యంగా కొంతమంది ఐఏఎస్ ల వ్యవహార శైలిపై అనేక రకాల విమర్శలు వారిపట్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వనికి అధికారుల తీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాల్సిన సీఎస్ చూసి చూడనట్లు ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. అందులో ఐఏఎస్ అధికారి ఇలంబర్తి గత ఐదు నెలలుగా కీలకమైన శాఖ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ లో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వానికి కీలక శాఖకు సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించిన ఐదు నెలల్లో శాఖ భ్రష్టు పట్టించారన్నా ప్రచారం సాగిన సీఎస్ రామ కృష్ణ రావు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇలాంటి అధికారులు చాల మందినే ఉన్నారు.పంచాయితీ రాజ్ సెక్రెటరి శ్రీధర్ పరిస్థితి అలాగే ఉంది. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లు సింగరేణి సిఎండి గా పని చేసిన శ్రీధర్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి.అయిన పంచాయితీ రాజ్ శాఖ బాధ్యతలు ఇచ్చారు. బాధ్యతలు తీసుకోని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు డిపార్ట్మెంట్ లో ఎవరికీ కలిసిన దాఖలాలు లేవు.ఎవరిని లెక్క చేయరన్న పేరుంది.ముఖ్య మంత్రి అయిన మంత్రులు అయిన , ప్రజా ప్రతినిధులు అయిన ఎవరికీ అందుబాటులో ఉండరు. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫా రాజ్ అహ్మద్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. హెచ్ ఎం డీ ఏ కమిషనర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారట.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎస్ లు ఐఏఎస్ ల పనితీరుపై నివేదికలు తెప్పించుకొని పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు రాజకీయ పరమైన జ్యోక్యం ఎక్కువ అయ్యి అధికారులను పని చేయనివ్వడం లేదు. పోలిటికల్ లీడర్లు ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి వాళ్ళ నియంత్రణలో ఉంచుకుంటున్న సీఎస్ నోరు విప్పడం లేదు. దింతో ఐఏఎస్ లకు పవర్ లేని పరిస్థితి నెలకొంది.గతంలో కాకి మాధవ రావు , మినీ మాక్సిస్ , కాపాడియా , మహంతి , రఘు వత్తాన్ రావు , హరి నారాయణ, శ్రవణ్ కుమార్ , ప్రదీప్ చంద్ర , రాజీవ్ శర్మ , ఎస్పీ సింగ్ లాంటి ఆఫీసర్లు ప్రజల కోసం పని చేశారన్న పేరుంది.రాజకీయ పరమైన జోక్యం ఎక్కువ అయినపుడు నేరుగా ముఖ్య మంత్రుల దృష్టికి తీసుకెళ్లేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రజల కోసం పని చేయాల్సిన అధికారులు బాహాటంగానే తమకు పై లెవల్ నుండి అనుమతి వస్తే చేయలేమని చెప్పడం పలు వివాదాలకు కారణం అవుతుంది. లేటెస్ట్ గా మరోసారి ఇలంబర్తి బదిలీ చేసాక మునిసిపల్ బాధ్యతలు రామ కృష్ణ రావుకు అప్పగించింది ప్రభుత్వం. రామ కృష్ణ రావు ఛార్జ్ తీసుకున్న మునిసిపల్ లో రొటీన్ ఫైళ్లు చూడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇలంబర్తి శాఖను భ్రష్టు పట్టించి వెళ్తే కనీసం రామ కృష్ణ రావు అయిన గాడిలో పెడతారని ఆశిస్తున్నారు బాధితులు. ఇప్పటికే కుప్పలు తెప్పలు గా పేరుకుపోయిన ఫైళ్ళతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఉట్కూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతుంది

**- త్వరలోనే ఉట్కూర్ రైల్వే స్టేషన్ క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్**

**- దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో భేటీ అయిన మంత్రి వాకిటి శ్రీహరి**

**- ఈ ప్రాజెక్టు వల్ల 30 గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:





ఉట్కూర్ ను క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్ చేయడం స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం రైల్వే నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ తో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ కావడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ – నారాయణపేట – వికారాబాద్ జిల్లా ప్రాంతాలతో పాటు,అనేక గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు భూసేకరణ కోసం రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే రూ.438 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.122 కి.మీ రైల్వే లైన్ కృష్ణా-మక్తల్-నారాయణపేట-దామర్గిద్ద-బలంపేట-దౌల్తాబాద్-కొడంగల్-పరిగి-వికారాబాద్ అలైన్‌మెంట్ భాగంగా ఉట్కూర్ స్టేషన్లలో ఒకటిగా గుర్తించబడింది.దీనిని క్రాసింగ్ స్టేషన్గా అప్ గ్రేడ్ చేయడం వల్ల స్థానికంగా 30 గ్రామాల ప్రజలు దాదాపుగా 60000 లకు పైగా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వీరంతా కూడ జీవనోపాధి కోసం వివిధ నగరాలకు వెళ్లి రావడానికి వీలుగా ఉంటుందని ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని ఉట్కూర్ రైల్వే స్టేషను క్రాసింగ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలన్నారు.ఈ అంశంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జిఎం కోట్ల ఉదయ్ నాథ్,రైల్వే సెక్రటరీ శ్రీనివాస్,ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు

# వైద్యుడు ఇంట్లో భారీగా పట్టుబడిన డ్రగ్స్..

**- పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.3 లక్షలు.**

**- డాక్టర్ అరెస్ట్... మరో ముగ్గురుపై కేసు నమోదు.**

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:




పది మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు వైద్య వృత్తితో ప్రాణం పోయాల్సిన వైద్యుడే ప్రాణాంతకమైన డ్రగ్స్ కు బానిస అయ్యాడు. డ్రగ్స్ కొనాలంటే తనకు తగినంత డబ్బు లేదని ముగ్గురు స్నేహితులు చేసే డ్రగ్స్ వ్యాపారం లో పాలుపంచుకున్నాడు. ఢిల్లీ, బెంగళూరు నుంచి దిగుమతి చేసుకున్న డ్రగ్స్ను తన ఇంట్లో పెట్టుకుని అమ్మకాలు సాగిస్తూ ఎక్సైజ్ ఎస్టిఎఫ్ బీ టీం కు జాన్ పాల్ అనే పీజీ డాక్టర్ పీజీ చదువుతున్న డాక్టర్ పట్టుబడ్డాడు. ముషీరాబాద్ లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ డ్రగ్ సమ్మకాలు జరుపుతున్న జాన్ పాల్ ను ఎస్టిఎఫ్ బీ టీం పట్టుకున్నారు. వైద్యుడు ఇంట్లో తనిఖీలు చేస్తున్న తరుణంలో అతని ఇంట్లో లభించిన డ్రగ్సును చూసి ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి ఎస్ టి ఎఫ్ టీముకు చోటు చేసుకుంది. హైదరాబాద్ కు చెందినటువంటి ప్రమోద్, సందీప్, శరత్ అనే ముగ్గురు స్నేహితులు బెంగుళూరు ఢిల్లీ నుంచి డ్రగ్స్ ను తెప్పిస్తారు. వచ్చిన డ్రగ్స్ ను డాక్టర్ జాన్ పాల్ నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో పెట్టి అమ్మకాలు సాగిస్తూ ఉంటారు. ముగ్గురు చెప్పిన వారికి జాన్ పాల్ నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో పెట్టి అమ్మకాలు సాగిస్తూ ఉంటారు. ముగ్గురు చెప్పిన వారికి డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ వచ్చిన డబ్బును వారికి ఇస్తూ ఉంటాడు. ఈ అమ్మకాలు జరిపినందుకు తన వద్ద ఉన్న డ్రగ్స్ ను తాను ఉచితంగా వాడుకుంటూ డాక్టర్ జాన్ పాల్ అమ్మకాలు జరుపుతూ చేసి పెడుతున్నట్లు డాక్టర్ జాన్ పాల్ అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టిఎఫ్ టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు, కానిస్టేబుల్ విజయ్ కృష్ణ సిబ్బందులు కలిసి డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాల నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో 26.95 గ్రాముల ఓజి కుష్,6.21 గ్రాముల ఎండిఎం ఎ, 15 ఎల్ ఎస్ డి బాస్ట్స్, 1.32 గ్రాముల కొకైన్,5.80 గ్రాముల గుమ్మస్, 0.008 గ్రాముల హాసిస్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు విలువ ఉంటుందని ఎస్ఐ బాలరాజు తెలిపాడు. డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిపై కూడా కేసు నమోదు చేశారు. ఒక డాక్టర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుకోవడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం నిర్వహించే 'సర్దార్ ఏ150 ఏక్తా మార్చ్'లో పాల్గొనాలని యువతను కోరిన రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే. లక్ష్మణ్

**'సర్దార్ ఏ150 ఏక్తా మార్చ్'కు సంబంధించిన జిల్లా స్థాయి పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ లక్ష్మణ్**







వెలుతురు 04 నవంబర్ 2025, హైదరాబాద్:

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు నిర్వహించనున్న 'సర్దార్ ఏ150 ఏక్తా మార్చ్' లో చురుకుగా పాల్గొనాలని యువతకు మంగళవారం రోజున రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్రను పోషించారన్నారు. హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేయటం ద్వారా ఈ ప్రాంత సమైక్యత, సార్వభౌమత్వాన్ని పటేల్ సుస్థిరం చేశారని.. అందువల్ల తెలంగాణకు సర్దార్ పటేల్‌తో ఒక ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు. "కుల మత బేధం లేకుండా జాతీయ సమైక్యతను సాధించడంలో సర్దార్ పటేల్ నాయకత్వం కీలకపాత్ర పోషించింది" అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం, ఆయన ఆశయం సమైక్య భారత్ ను ముందుకు తీసుకెళ్లడం మనందరి సమష్టి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ పాదయాత్రల ఉద్దేశాన్ని వివరించిన ఆయన.. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించడం, యువతలో దేశభక్తిని నింపడం వీటి లక్ష్యమని రాజ్యసభ ఎంపీ అన్నారు. సమైక్యత, స్వదేశీ, మాదకద్రవ్యాలు లేని భారత్ వంటి ఆదర్శాలను యువత నిలబెట్టాలని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు దోహదపడాలని ఆయన కోరారు. ఏక్తా మార్చ్‌కు సంబంధించిన జిల్లా స్థాయి పాదయాత్ర పోస్టర్‌ను కూడా డాక్టర్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ పాత్రికేయ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ మాధవి కొల్లి, సర్దార్ ఏ150 ఏక్తా మార్చ్‌కు నామినేట్ అయిన శ్రీ సామల పవన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ జిల్లా యువజన అధికారి శ్రీ సైదా నాయక్, మై భారత్ హైదరాబాద్ జిల్లా యువజన అధికారి ఖుష్బు గుప్తా పాల్గొన్నారు.

# సంపాదకీయం.. పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు.



ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్ధాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయార్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

## నైజీరియాలో క్రైస్తవులపై మారణహోమం

**- ఇలాగే సాగితే జోక్యం చేసుకోక తప్పదు**

**- నైజీరియా ప్రభుత్వానికి ట్రంప్ హెచ్చరికలు**




**వాషింగ్టన్,నవంబర్4( వెలుతురు):**
నైజీరియాలో దాడులకు అమెరికా సిద్ధపడుతుందనే అనుమానాలు బలపడుతున్నాయి. అక్కడి వనరులపై ట్రంప్ కన్నుపడిందన్న ప్రచారం సాగుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా ట్రూత్‌లో నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను చంపడానికి అనుమతిస్తూనే ఉంది. అక్కడి ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపులు క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నాయి. అమెరికా వెంటనే అన్ని సహాయాలను నిలిపేస్తుంది. ఇప్పుడు అమెరికా సైన్యం ఆ దేశంలోకి వెళ్లి ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో నైజీరియా ఉలిక్కిపడింది. ఆఫ్రికా ఖండంలో 230 మిలియన్ల అత్యంత జనాభా కలిగిన దేశం నైజీరియా. ఈ జనాబాలో ముస్లింలు, క్రైస్తువులు దాదాపుగా సమానంగా ఉన్నారు. సాయుధ గ్రూపుల ఘర్షణలో అనేక మంది ముస్లిములు అధిక సంఖ్యలో మృతి చెందారు. బొకోహారం వంటి ఉగ్రవాద ముఠాల వల్ల అన్ని మతాలవారు మరణిస్తున్నారు. క్రైస్తవులే లక్ష్యం అనేదానికి స్పష్టమైన ఆధారాలు లేకున్నా, క్రైస్తవులు కూడా మరణిస్తున్నారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరించారు. తమ దేశంపై మత పరంగా అసహనం వ్యక్తం చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం నైజీరియన్లకు మతపరమైన స్వేచ్ఛ కోసం, వారి విశ్వాసాలను కాపాడటానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పౌరులకు భద్రతను ప్రభుత్వం కల్పిస్తుందని, తీవ్రవాద అంతానికి అమెరికాతో సహా అంతర్జాతీయంగా కలిసి పనిచేస్తామని వెల్లడించారు. నైజీరియాలో సామూహికంగా క్రైస్తవులను హత్యలు చేస్తున్నందున మత స్వేచ్ఛను ఉల్లంఘించే దేశంగా గుర్తించాలని అమెరికా సెనేటర్ టెడ్ క్రూజ్ గత వారం కాంగ్రెస్‌లో ప్రకటించిన తరువాత ట్రంప్ ఈ బెదిరింపులకు చేయడం గమనార్హం. ట్రంప్ ఉద్దేశం వేరని, రక్షణ సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ వాహకాల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్, రాగి, లాందనం, నియోడైమియం, ప్రసోడైమియం వంటి కీలక ఖనిజ నిక్షేపాలు నైజీరియాలో ఉన్నాయని వాటి కోసమే ట్రంప్ బెదిరింపులని పలువురు విశ్లేషిస్తున్నారు.

## శ్రీవారికి వెండి గంగాళం వితరణ

**- హైదరాబాద్ భక్తుడి విరాళం**

**తిరుమల,నవంబర్ 4 ( వెలుతురు):**
ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున కొండకు తరలి రావడం, స్వామిని దర్శించుకుని విరాళాలు అందించడం జరగుతోంది.ప్రతీరోజు కొన్ని వేల మంది ఆ గోవిందుడిని దర్శించుకుంటారు. అంతేకాకుండా ఎవరి స్తోమత బట్టి వారు స్వామికి విరాళాలు ఇస్తుంటారు. వజ్రాలు, బంగారం, వెండితో చేసిన ఆభరణాలు, వస్తువులు.. లేదా పెద్ద మొత్తంలో నగదును విరాళంగా అందజేసి ఆ శ్రీవారిపై తమ భక్తిని చాటుకుంటారు. అదే విధంగా హైదరాబాద్‌కు చెందిన ఓ భక్తుడు కుటుంబంతో కలిసి శ్రీవారికి భారీ వెండి గంగాళాన్ని విరాళంగా సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన జక్కారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు (మంగళవారం ఉదయం కుటుంబసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి రూ.30 లక్షలు విలువ చేసే 22 కేజీల వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయం ముందు ఆలయ అధికారులకు గంగాళాన్ని భక్తుడు తన కుటుంబసభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుకు ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ

**- సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు**

**- నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు**



**వాషింగ్టన్,నవంబర్4( వెలుతురు):**
అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరపున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు. ఈ కేసు విచారణపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇందులో మేం గెలిస్తే.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న, సురక్షితమైన దేశంగా అమెరికా నిలుస్తుంది. ఒకవేళ ఓడిపోతే పేద దేశంగా మారుతుంది. అలా జరగొద్దని భగవంతున్ని కోరుకుంటున్నా అని రాసుకొచ్చారు.

## అమెరికా బాటలో కెనడా.. భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ...

**టోరంటో,నవంబర్4( వెలుతురు):**
అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.




## హిందూపురంలో వందేభారత్ స్టాప్

**- వెల్లడించిన ఎంపి బికె పార్థసారథి**

**హిందూపురం,నవంబర్4( వెలుతురు):**
వందే భారత్ రైలు పది రోజుల్లోపు హిందూపురంలో ఆగుతుందని ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. హిందూపురానికి వచ్చిన ఆయన విలేకరలుతో మాట్లాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, తాను రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్నతో మాట్లాడామని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ రైలును ఆపేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. బళ్లారి నుంచి మడకశిర మీదుగా రైల్వే ట్రాక్ పనులు వేగంగా సాగుతాయని అన్నారు. చాకర్లపల్లి రైల్వే గేటువద్ద ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దీనికి రూ.29 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఏడాదిలోపే పనులు పూర్తవుతాయని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, రూ.92 కోట్లతో పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ కన్వీనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, పట్టణాధ్యక్షులు వెంకటేశ్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిందే

**- బీసీ విద్యార్థి జేఏసీ దీక్షను ఉద్దేశించి ప్రసంగించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:**

బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకై ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి జేఏసీ గౌరవ అధ్యక్షుడు జంపాల రాజేష్ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హాజరై మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేవి న్యాయమైన డిమాండ్ అని 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మేము అడుగుతుంటే అగ్రకులాల వారు హైకోర్టు మెట్లెక్కి అడ్డుకోవడం సరికాదని,ఇన్ని సంవత్సరాలు మాకు రావాల్సిన ఉద్యోగాలు రాజకీయ పదవులు 5 శాతం లేని అగ్రవర్ణాలు అనుభవిస్తున్నరని అన్నారు. ఇప్పటికైన బీసీలందరు ఐక్యమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బారి అశోక్,చేరాల వంశీ,నూకల మధు గణేశ్,రమేష్, సంతోష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## మార్పుకు నాంది పలికిన బూజునూరు

**- హరి ప్రసాద్ తన స్వగ్రామంలో వినూత్న పద్ధతిలో కొత్త ఇంటి నిర్మాణానికి శ్రీకారం...**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 04 :** బూజునూరు గ్రామం, ఇల్లందకుంట మండలం, కరీంనగర్ జిల్లాకు చెంది న ప్రముఖ ఎన్ఆర్ఐ (NRI) సరిగొ మ్ముల హరి ప్రసాద్ తన స్వగ్రామం లో వినూత్న పద్ధతిలో కొత్త ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ఇంటికికి "రాజగృహ" అనే పేరును పెట్టదల్చారు. ఈ కార్యక్రమంలో గ్రా మ పెద్దలు, స్నేహితులు, బంధువు ల సమక్షంలో గౌతమ బుద్ధుడు, డా క్టర్ బి.ఆర్. అంబేద్కర్ గార్ల చిత్ర ప టాలకు పూల మాలలు వేసి ఈ కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు, గ్రామ అభివృద్ధికోసం చర్చించే వనరుల కేంద్రంగా (Resource Center) పని చేస్తుందని హరి ప్రసాద్ చెప్పారు. విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమా లతో పాటు స్టూడెంట్స్ కి టెక్నాలజీ ని దగ్గర చేసే టెక్నికల్ హబ్ గా మా రుస్తానని హరి ప్రసాద్ గ్రామస్థుల తో చెప్పారు. గ్రామస్థులు హరి ప్రసా ద్ సరిగొమ్ముల ఈ సరికొత్త ఆలో చనను అభినందిస్తూ, అమెరికాలో ఉంటున్నా మూలాలు మరువలే దని, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉ న్నారని ప్రశంసించారు. ఈ ఆలోచ న విధానానికి అభినందిస్తూ పండగ వాతావారణం తలపించేలా టపా సులు కాల్చి ఆనందం వ్యక్తం చేశా రు. తను ఎలాంటి కార్యక్రమాలు తలపెట్టిన మేము వెన్నంటే ఉం టామని, ఈ కార్యక్రమంతో గ్రామ స్థులు బూజునూరు గ్రామం సరికొత్త మార్పు దిశగా అడుగులు వేసిందని మంగళవారం వెలుతురు ప్రతినిది తో ఒక ప్రకటనలో తెలిపారు.

## లోయపల్లి గ్రామంలో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ కార్యక్రమం




**మంచాల వెలుతురు నవంబర్ 4:**

మంచాల మండలం లోయపల్లి గ్రామంలో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనేకమంది కంటి సమస్యలతో బాధపడుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు కొత్త వెలుగు ప్రసాదించ బడింది దూరదృష్టి. సమీప దృష్టి వంటి సమస్యలతో ఇబ్బందిపడుతున్న వారికి నిపుణులైన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి వారి అవసరానికి తగిన అద్దాలు ఉచితంగా అందజేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫౌండేషన్ చూపిన నిస్వార్థ సేవ సమాజంలో చైతన్యాన్ని నింపుతోంది ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తిని నింపింది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును ప్రసారించే కళ్ళ సంరక్షణలో జనసందేశ్ ఫౌండేషన్ ఒక మార్గదర్శక సంస్థగా నిలుస్తోంది ఈకార్యక్రమంలో జనసందేశ్ ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి దాన్నే భాషయ్య డాక్టర్ మధుసూదనారెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శి కారింగు రాజు గౌడ్ బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు బండి రాజు గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ పోలగోని రామచంద్రయ్య ఆర్గనైజర్ అశ్వల బాలరాజు కన్వీనర్ మోర శ్రీ శైలం. మాజీ బూత్ అధ్యక్షులు సుంకర మహేష్ గౌడ్ భాను చెరుకు జగదీష్ గౌడ్ తదితరు లు పాల్గొన్నారు

## సామాజిక మాధ్యమాల్లో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ పై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- సైబర్ క్రైమ్స్ లో ఫిర్యాదు చేసిన బీసీ నేత లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలహీన వర్గాలకు చెందినటువంటి నవీన్ యాదవ్ పై సామాజిక మాధ్యమాల్లో ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న సంస్థలు మరియు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బషీర్ బాగ్ లోని సైబర్ క్రైమ్స్ లో ఫిర్యాదు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఒక బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తుంటే ఓర్వలేని కొంతమంది అతని వ్యక్తిత్వాన్ని తప్పుదోవ పట్టించేలా, ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రవర్తిస్తూ న్నారు.బీసీల పైన ఇలా కుట్రలు పండుతూ ఎలాగైనా వారు రాజకీయంగా ఎదగొద్దని దుర్దేశంతో ఇలా చేస్తున్నారని లింగంగౌడ్ తెలిపారు. వారిని గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరబోయిన లింగయ్య యాదవ్ గోదా రవీందర్ తదితరులు ఉన్నారు

## కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:**



ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి గారి పర్యవేక్షణలో "కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్బీ ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును మంజూరు చేసింది. సామాజిక న్యాయ సాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశకత్వంలో నడుస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)లో కీలక నాయకుడిగా ఎదిగిన శేఖర్ ఓయూ అధ్యక్షుడిగా, పలు జిల్లాలకు ఇన్‌చార్జ్‌గా తన సేవలను అందిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించిన తల్లిదండ్రులు సరోజ-అంజయ్య దంపతులకు జన్మించిన శేఖర్ చిన్న వయసులోనే విద్యపట్ల ఆసక్తి పెంచుకొని, ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆపై ఎల్.బి.నగర్‌లో పదో తరగతి వరకు, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి తక్కువ వనరులతోనే ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడగా, విద్యార్థి నాయకుడిగా పోరాటాలలో ముందువరుసలో నిలబడి తన కృషితో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో పీజీ పూర్తి చేసిన శేఖర్ ఒకవైపు సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే, మరోవైపు ఉన్నతవిద్యలో ప్రగతిని ఆపకుండా పీహెచ్‌డీ ప్రవేశం పొంది పరిశోధనలో ప్రతిభ చాటారు. డాక్టరేట్ బిరుదు అందుకున్న అనంతరం తనకు స్ఫూర్తిగా నిలిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను వారి నివాసంలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పరిశోధన అవాంతరం లేకుండా పూర్తిచేయడానికి ఎంతో చొరవ తీసుకొని సహకరించిన తన గురువర్యులు ప్రొఫెసర్ వై. పార్థసారథి గారితో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. చిన్నతనంలో కూలీ పనులు చేస్తూ మరోవైపు సామాజిక న్యాయం,సమానత్వ సాధన కోసం జరిగిన దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేస్తూనే, విద్యను ఆయుధంగా మార్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకున్న కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకవర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులని ప్రభుత్వం ఆదుకోవాలి

**- ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్**



**మంచాల వెలుతురు నవంబర్ 4:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పంటలను కూరగాయల తోటలను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ రైతు సంఘం నాయకులు ఈసందర్భంగా ప్రజాసంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామం లో వరి చేను పత్తి చేను టమాట తోటలు పొప్పడి తోటలు రైతులు సాగు చేసుకుని పండించిన పంటలన్నీ కూడా అకాల వర్షాలతో పూర్తిగా దెబ్బ తిని పంట నష్టం జరిగింది ప్రభుత్వాలు రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదని అనేక సందర్భాల్లో గొప్పలు చెబుతున్న మాటలు ఆచరణలో పెట్టడంలేదు రైతులు పడుతున్న బాధలు పట్టించుకోవడం లేదు ఇప్పటి వరకు ఈ అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసా యశాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయటంలో విఫలమయ్యారు అధికారులు రైతు పొలాలకు వచ్చి చూసే పరిస్థితి లేదు రైతు కన్నీళ్లు కారుతున్నాయి ఎందుకని రైతుల విషయంలో ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట లేక చేతికొచ్చిన పంట భూమి పాలు అవుతుంటే రైతులు పొలాలు విడిచి వలస పోయే పరిస్థితి వస్తుంది రైతు బంధు తక్షణమే ఇవ్వాలి పంట నష్ట పోయిన రైతులందరినీ ఆదుకొని వాళ్లకు భరోసా ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వాలపైన ఉంది కనుక రైతులను ఆదుకోకపోతే రైతులందరినీ ఏకంచేసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం వెంటనే ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అప్పుడే రైతు రాజు అనే పదానికి అర్థం ఉంటుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు మండల కార్యదర్శి దంటు మధుసూదన్ రెడ్డి ఆరుట్ల అధ్యక్షులు చిందం శ్రీశైలం చిందం వెంకటేష్ గౌరిగి నరసింహ చింతపల్లి నరసింహారెడ్డి పాండాల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాదాలు

**- పలు కుటుంబాల్లో తీరని విషాదాలు**





**హైదరాబాద్,నవంబర్4( వెలుతురు):**

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. గత వారం కర్నూలు జిల్లాలో వేమురి కావేరి బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం తెల్లవారుజామున మూడు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం దామరాజు పల్లి దగ్గర జబ్బార్ ట్రావెల్స్ బస్సు ఓ ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బెంగుళూరుకు చెందిన ఓ మహిళ మరణించగా మరో 8 మంది గాయపడ్డారు. ఈ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తోంది. మృతురాలు బెంగళూరుకు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు.. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం జూబ్లీనగర్‌లో భారతి ట్రావెల్స్‌కి చెందిన బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. పది మందికి గాయాలయ్యాయి. ఆయా ఘటనలపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే సోమవారం తెల్లవారు జామున చేవెళ్లలో జరిగిన ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందారు. చేవెళ్లలో తెల్లవారక ముందే బస్సెక్కిన 19 మంది ప్ర యాణికుల బతుకులు తెల్లారేలోగా కానరానిలోకాలకు మరలిపోయాయి. గమ్యస్థానాలకు చేరుకోక ముందే తమ వారికి దూరమయ్యా రు. క్షేమంగా వెళ్లొచ్చని ఆర్టీసీ బస్సు ఎక్కిన వారికి కంకర టిప్పర్ రూపంలో మృత్యుశకటం ఎదురొచ్చి ప్రాణాలనే బలి తీసుకున్నది. నిద్రలో ఉన్నవారు కొందరు శాశ్వత నిద్రలోకి జారిపోయారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురై 19 మంది సజీవ దహన మైన ఘటనను మరువకముందే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. హైదరాబాద్- బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జా రింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక వి లవిల్లాడుతూ చనిపోయారు.

## రూ. కోటి విలువ చేసే డ్రగ్స్ కాల్చివేత..

**గంజాయి, డ్రగ్స్ కల్చివేత..**



**బషీర్ బాగ్ వెలుతురు 4 నవంబర్ :**

హైదరాబాద్ ఎక్సైజ్ డిజిజన్‌లోని అమీర్‌పేట్, ధూళిపేట్, కాచిగూడ, ముషిరాబాద్, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 104 కేసుల్లో పట్టుకున్న గంజాయి, డ్రగ్స్‌ను మంగళవారం కాల్చివేశారు. షాద్‌నగర్‌లో ఉన్న జీజే మల్టీకావ్ ప్రైవేట్ లిమిటేడ్‌లో కాల్చివేశారు. డ్రగ్స్‌ను, గంజాయిని కాల్చి వేయాలని హైదరాబాద్ డిప్యూటి కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి ఇచ్చిన అదేశాల మేరకు ఏఈఎస్ శ్రీనివాసరావు కల్పించారు కల్పించారు 295 కేజీల గంజాయి, 7.65 గ్రాములు ఎండిఎంఏ, 1.25 కేజీల స్ట్రా పప్పీ, కొద్దిపాటిగా కోకైన్, హాశీష్ అయిల్ పెంనల్ ఇంజక్షన్లు , 35 ఎంఎల్ హైక్లోరిడ్‌ను కాల్చివేసిన వాటిలో ఉన్నాయి. కాల్చేస్తున్న డ్రగ్స్ విలువ సుమారు కోటి పైన ఉంటుందని అంచనా వేశారు.

## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

**సుమోటోగా కేసు నమోదు చేసిన మానవహక్కుల సంఘం**

**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ౼గా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

**- రెండేళ్లలో కాంగ్రెస్ పానలో తెలంగాణ విధ్వంసం**

**- రేవంత్ నోటి దురుసుతో కెసిఆర్‌పై అభాండాలు**

**- మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**




**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి జోస్యం చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండేళ్లకే ఆశలన్నీ పటాపంచలయ్యా యన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి.. నీటి విలువ, నోటి విలువ తెలియదన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్ ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల కోసం ప్రచారం చేస్తోన్నది సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఇష్టమెచ్చినట్లు మాట్లాడటమే సీఎం రేవంత్ రెడ్డికి తెలుసునని మండిపడ్డారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై కోపంతో మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నా రంటూ రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్గొండ తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఆ జిల్లాలోని ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు వరకు ఎస్ఎల్బీసీని కాంగ్రెస్, టీడీపీలు ఎందుకు పూర్తి చేయ లేదని ఆ యా పార్టీల నేతలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ విషయంలో అవాస్తవాలు చెప్తుందంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. ఈ మూడు పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఈ ఎన్నికల్లో ప్రచార జోరు ఉపందుకొంది. ఆ పార్టీల అగ్రనేతలు సైతం రంగంలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఓటర్లకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కీలక హామీలు గుప్పిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక ఫలితం నవంబర్ 14వ తేదీన వెలువడనుంది.

## తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులు



**మునుగోడు, నవంబర్ 4 (వెలుతురు):**
మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల పరమపదించారు. మంగళవారం బిఆర్ఎస్ మండల నాయకులు కోకా పేటలోని వారి నివాసంలో తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్,ఎలగలగూడెం మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి,యడవల్లి సురేష్ కుమార్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మండల భాజపా నాయకులు



**మునుగోడు, నవంబర్ 4 (వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మునుగోడు భారతీయ జనతా పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో లంకల దీపక్ రెడ్డి గెలుపు తథ్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,పగిళ్ల భిక్షమయ్య, అక్కెనపల్లి సతీష్,పందుల యాదయ్య,బీసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

**- నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 04**
ఈ నెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, నాగరాజు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
మండల స్థాయి క్విజ్ పోటీల్లో

## కొమ్మాయిగూడెం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రధమ బహుమతి

**- జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక**



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 04**
రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఉన్నత క్విజ్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాయిగూడెం విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ఈ క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎర్ర మనీష్ ,బాతుక మల్లేష్ మరియు బుర్ర మనోహర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మురళీధర్ ,సఫియా బేగం ,కోట విజయ వెంకన్న ,మందడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసచారి, బండ బాలరాజు ,గడ్డం శ్రీనివాస్ మరియు సమ్రీన్ మేడం అభినందించడం జరిగింది .వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది.

## బీఆర్ఎస్ చేసిన సంక్షేమమే పార్టీ అభ్యర్థి విజయం ఖాయం

**- ఉప ఎన్నికల్లో మాగంటి సునీత విజయ ఢంకా...**

**- బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ జమిర్...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 04:**
బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపుకు దారి కాబోతున్నాయాని, మాజి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం ఎన్నో చర్యలు తీసుకున్నారని, ఇప్పుడు అవే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ విజయానికి సూచిక కాబోతున్నాయని రాంజోల్ వార్డు బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ జమిర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళా ఖాతాలో 2500 రుపాయలు, వృద్ధులకు 2 వెయ్యిల నుంచి 4 వెయ్యిలకు, వికలాంగులకు రెట్టింపు చేస్తామని విస్మరించారని అన్నారు.

## ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో పర్యావరణహిత ఎకో బజార్ నిర్వహణ కార్యక్రమం




**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 04**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణహిత ఎకో బజారును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యాపార నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణ కలిగింపజేయాలన్న సంకల్పాన్ని పెంపొందింప చేయడం ప్రధాన ఉద్దేశ్యాలుగా ఈ ఎకో బజార్ నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థులచే వివిధ వస్తువులు, తినుబండారాలు ప్లాస్టిక్ రహిత పదార్థాలతో కూడిన 16 స్టాళ్ళను ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని, తెలంగాణ పిండివంటలను విద్యార్థులే స్వయంగా తయారుచేసి ఈ స్టాళ్ళలో అమ్మడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సి. జగదీష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు చదువుతోపాటు మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉపాధిని పొందే అవకాశం ఉంటుందని అన్నారు. రామన్నపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు విచ్చేసి స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఐక్య ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్న బాబు, పాలనాధికారి జి. కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ జి. సునీత,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ ఆర్. శ్రీను, టి. శ్రీనివాస్, బాలరాజు, అమర్, నరేష్ ,ఆంజనేయులు, రవి, రాధిక తదితర అధ్యాపకులతో పాటు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మరణించిన చలమళ్ళ శ్రీనివాస్ కుటుంబానికి గ్రామ పెద్దల ఆర్థిక సాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 04**
మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన చలమళ్ళ శ్రీనివాస్ ఇటీవల అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి “చేయి చేయి కలుపుదాం శ్రీనివాస్ కుటుంబానికి భరోసానిద్దాం”అనే నినాదానికి ముందుకు వచ్చి కొంగరి బాలరాజు అకౌంట్ లో వేసిన 94,317 రూపాయలను మంగళవారం గ్రామ పెద్దలు అందరూ కలిసి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి భార్య పిల్లలకు ధైర్యం చెబుతూ శ్రీనివాస్ లేని లోటు తీర్చలేనిదని,ధైర్యంగా ముందుకు సాగాలని,మీ కుటుంబానికి గ్రామం భరోసాగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తినిస్తాయి అని అన్నారు.శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కూడా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు,మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, నాయకులు గోశిక చక్రపాణి, సాయిని శేఖర్, పున్న భద్రాచలం, పున్న కనకరత్నం, చిలువేరు వెంకటయ్య, మూడుదొడ్ల రాజు, దొంత యాదగిరి, పున్న యాదగిరి, గంజి రామకృష్ణ, పున్న శివ కుమార్, సింగం ఉపేందర్ తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ మహాదేవాలయం కార్తీకమాస దీపోత్సవం





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 04 :**
నారాయణఖేడ్ పట్టణంలో 10.11.2025 భక్త మార్కండేయ దేవాలయంలో స్కంద పురాణంలో కార్తీకమాస విశిష్టత చెప్పబడిందిన కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్, న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్. ఈ శ్లోక అర్థం ఏమిటంటే కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదుబీ సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదుబీ వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదుబీ గంగానది మించిన ఇతర నది లేదు అని అర్థం ధార్మిక ఆలోచనలు కలిగిన ప్రజలు ఏక భుక్తము చేసుకుంటూ అనేక వ్రతాలు చేస్తారు. . రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును.. ఈ కార్తీకమాసంలో నది స్నానమాచరించి శివ కేశవులను దర్శించి దీపారాధన చేయడం అనేక రకముల పుణ్యములు కలిగి కృతార్థులవుతారు పురోహిత సార్వభౌమ శత ప్రతిష్ఠా చార్య రత్న మల మంచి గురురాజ శర్మ వైదిక వేద స్మార్త జ్యోతిష్య చండీ ఉపాసకులు నారాయణఖేడ్.

## రంగారెడ్డి జిల్లా రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డాక్టర్ డి ఓం ప్రకాష్



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 04 :**
రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల ప్రముఖ సామాజిక సేవకర్త,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి. ఓం ప్రకాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని, రోడ్లపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

**- పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు**

**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**
నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురెదురుగా ఢీకొన్న ప్యాసింజర్ గూడ్స్ రైలు

**రాయపూర్,నవంబర్ 4( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లో రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్‌పుర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్‌-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్‌-హావ్‌డా లైన్ మార్గంలో రైళ్లరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు.

## జహీరాబాద్‌లో భారీ రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

### 295 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం...

**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ శివారులో భారీ రేషన్ బియ్యం అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో హుగ్గెల్లి గ్రామ శివారులోని బసవేశ్వర చౌక్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు, సివిల్ సప్లై అధికారులతో కలిసి నిర్వహించిన తనిఖీల్లో లారీ నంబర్ %+జీ27ు+%0019ను ఆపి పరిశీలించారు. తనిఖీలో భాగంగా ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే 295 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ. 9,44,640గా అంచనా వేయబడింది. విచారణలో లారీ డ్రైవర్ భౌవరియా అబ్దుల్ భాయ్ (58) మరియు యజమాని గోగారి ఇస్మాయిల్ భాయ్ (45) గుజరాత్ రాష్ట్రానికి చెందినవారని పోలీసులు గుర్తించారు. వీరు హైదరాబాద్ పరిసర ప్రాంతాల రేషన్ వినియోగదారుల వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, గుజరాత్ రాష్ట్రంలో అధిక ధరలకు అమ్మే ఉద్దేశంతో అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీనాథ్ మాట్లాడుతూ...లారీ మరియు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని తెలిపారు. పేదలకు కేటాయించిన బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.




## జహీరాబాద్‌లో కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలపై పోలీసులు దాడి

**- ఫైర్ సేఫ్టీ, శుభ్రత ప్రమాణాలు ఉల్లంఘన...**

**- ఇద్దరిపై కేసులు నమోదు చేసిన పోలీసులు...**






**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 04 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలపై పోలీసులు దాడి చేశారు. ఎలాంటి ఫైర్ సేఫ్టీ నియమాలు, శుభ్రత ప్రమాణాలు పాటించకుండ పాడైన పదార్థాలతో పిండి వంటకాలు (కారాలు) తయారు చేస్తున్న రెండు యూనిట్లను పోలీసులు పట్టుకున్నారు. జహీరాబాద్ టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. వినయ్ కుమార్, ఎస్ఐలు రాజేందర్ రెడ్డి, కే. సంగమేశ్వర్ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ప్రగతి నగర్ కాలనీలోని పరస్ కార తయారీ కేంద్రం, హమాలి కాలనీలోని అభినయ శ్రీ స్పెషల్ కార తయారీ కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. ఈ కేంద్రాలు పాడైన ఆహార పదార్థాలను వాడి, తగిన శుభ్రత లేకుండా పిండి వంటకాలు తయారు చేసి, జహీరాబాద్ పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి నిర్లక్ష్యంతో వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశముందని అధికారులు తెలిపారు. దాడి సందర్భంగా కార పదార్థాలు మరియు రా మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. ప్రజల ఆరోగ్యానికి హానికరంగా వ్యవహరించిన యజమానులు పరస్ కార తయారీ కేంద్రం యజమాని పరాస్ నాథ్ (తండ్రి: రఘునాథ్), అభినయ శ్రీ స్పెషల్ కార తయారీ కేంద్రం యజమాని ఆయెన పేరుమల్ (తండ్రి: తనికుడ) పై కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డిజిపి

- టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం
- టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాద కారణం
- దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి



హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నా మన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

## మణికొండలో రాజకీయ నేతల కాల్పుల కలకలం

- అల్లుడి స్వాధీనంలోని స్థలం ఖాళీ చేయించేందుకు ఒత్తిడి
- ఈ సందర్భంగా మాజీమంత్రి కెఇ ప్రభాకర్ కాల్పులు



హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
మణికొండ పంచవటి కాలనీలో మంగళవారం తుపాకీ కాల్పులు కలకలం సృష్టించాయి. ఎపికి చెందిన మాజీమంత్రి ప్రభాకర్ ఓ స్థల వివాదంలో గాల్లోకి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. మణికొండ పంచవటి కాలనీలో తన స్థలాన్నీ ఖాళీ చేయాలని బాధితులను ప్రభాకర్ బెదిరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తుపాకీతో గాల్లోకి ప్రభాకర్ మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. బాధితులను స్థలంలో నుంచి బయటకు గెంటేసి గేటుకి ప్రభాకర్ అనుచరులు తాళాలు వేసినట్లు తెలుస్తోంది. అయితే, రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. హైదరాబాద్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కాల్పులకు సంబంధించి కీలక విషయాలు బయటకొచ్చాయి. కేఈ ప్రభాకర్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య రచ్చ కారణంగా ఈ గొడవ జరిగినట్లు తెలిసింది.వివరాల్లోకి వెళ్తే.. కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్ కుమార్తెకు, నందీశ్వర్‌గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్ గౌడ్‌కు చాలాకాలం కిందట పెళ్లి జరిగింది. ఆ దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు నడుస్తున్నాయి. ఈ గొడవల కారణంగా వారు విడాకులు తీసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. దీంతో తన కుమార్తెకు కట్నంగా ఇచ్చిన ప్లాట్ ఖాళీ చేయాలని అల్లుడు నందీశ్వర్ గౌడ్‌పై కేఈ ప్రభాకర్ ఒత్తిడికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో కేఈ ప్రభాకర్‌ను అభిషేక్ గౌడ్ గన్‌తో బెదిరించారు. తుపాకీతో గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ బెదిరింపులపై అక్టోబర్ 25వ తేదీన రాయదుర్గం పోలీసులకు కేఈ ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. అప్పట్నుంచి అభిషేక్ గౌడ్ కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ క్రమంలో మణికొండలోని పంచవటి కాలనీలో అభిషేక్ గౌడ్ నివాసానికి వెళ్లిన పోలీసులు వెపన్ కోసం సెర్చ్ చేస్తున్నారు.

## గచ్చిబౌలి కో లివంగ్ హాస్టల్‌లో దాడి

- నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు
- భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు. మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్‌లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు.. హోటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కస్టమర్లు ఉన్నారన్నారు.

## పాడి రైతులు పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి

- జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య
- గుండ్రెడ్డిపల్లి లో విజయవంతంగా ఉచిత మేఘా పశు వైద్య శిబిరం

తూప్రాన్, వెలుతురు నవంబర్ 4:
పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు.






మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, మరియు వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ పశువులకు ఎల్లప్పుడూ శుభ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశువులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్దిన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 04:
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు అలుగుబోయడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పక్కన రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీరు లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి ,నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుంది చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేది ఈ వరద ముప్పును ముందే ఊహించి వరదరాకుండా డైవర్షన్ చేసాం.. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైన్ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారింది దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరింది విషయం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాలను స్థానిక ఆర్టీవో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాను నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం..

## భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువే

- చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు
- విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి క్రీడలకు దగ్గరగా ఉండండి
- క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి
- ప్రభుత్వ విద్య ప్రభుత్వ వైద్యం రెండు బాగున్నపుడే పేదలకు న్యాయం జరిగినట్లు
- మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి











చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 04:
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో చౌటుప్పల్ పట్టణంలో మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రాష్ట్రస్థాయి మల్లఖంబ్ క్రీడల ప్రారంభోత్సవానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన విద్యాశాఖ అధికారులు ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు రెండు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించిన రాజగోపాల్ రెడ్డి అనంతరం ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొనే 7 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల వందన సమర్పణ స్వీకరణ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువే చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి క్రీడలకు దగ్గరగా ఉండండి క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి ప్రభుత్వ విద్య ప్రభుత్వ వైద్యం రెండు బాగున్నపుడే పేదలకు న్యాయం జరిగినట్లు గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉంది ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నా వంతుగా ప్రభుత్వంతో మాట్లాడతా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించాం సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలి మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యానికి నా ప్రత్యేక ధన్యవాదాలు

## డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

- ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం
- దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం గుర్తించింది.

డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ బృందం డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో ఓజి కుష్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి బాస్ట్స్, కొకైన్, గుమ్మస్, హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది.

## నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం...

- ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం
- స్టార్టప్స్ కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి
- క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:**

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ – క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహాకారం(Bilateral Cooperation), నైపుణ్య మార్పిడికి(Expertise Sharing) గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్- 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలతోనే అంతర్జాతీయ క్రీడా పోటీలు

- తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025 బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి




**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 4:**



తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.దగచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉంది" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు. పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం" అని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సుక్మా జిల్లాలో భారీగా డంప్ స్వాధీనం

**హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):**

ఇటీవల లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్ల తరవాత పోలీసులు చేపట్టిన గాలింపులు మావోలకు చెందిన భారీ ఆయుధ డంపు లభించింది. సుక్మా అడవుల్లో భద్రతా దళాలు చేపట్టిన ఓ ఆపరేషన్‌లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నాయి. జిల్లాలోని గోంగూడ -కంచాల అడవుల్లో బలగాలు మంగళవారం కూంబింగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టుల ఆయుధ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని గుర్తించాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతం నుంచి 17 రైఫిల్స్, రాకెట్ లాంచర్లు , ఆయుధాల తయారీ సామగ్రి, పరికరాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఘటనను ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చి చక్కటి జీవితాన్ని ప్రారంభించుకోవాలని ఎస్పీ సూచించారు. డీఆర్‌జీ వ్యూహాత్మక ఆపరేషన్‌ను ఆయన అభినందించారు. భారీగా లొంగుబట్ల తరవాత ఈ డంప్‌ను నిర్వహించేవారు లేకుండా పోయారని తెలుస్తోంది.

## ఆర్టీసీ బస్సు ఢీకొని టీచర్‌కు గాయాలు

**అల్లూరి,నవంబర్4( వెలుతురు):**

మక్కువ మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సాలూరు నుండి వయా మామిడిపల్లి మీదుగా దుగ్గేరు వెళ్లేందుకు వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మక్కువ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆకుల తవిటి నాయుడు గాయపడ్డారు. మంగళవారం తవిటి నాయుడు మధ్యాహ్నం ఇంటికి సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా, అదే సమయంలో దుగ్గేరు వెళ్లేందుకు మక్కువ ప్రధాన రహదారి వద్ద డ్రైవర్ బస్సును టర్న్ తీసుకోను సందర్భంలో అతనిని ఢకొన్నట్లు తెలుస్తుంది. కవిటి నాయుడు కాలుకు తీవ్ర గాయం కావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించిన ట్లు సమాచారం. పోలీసులు దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## గజ్వేల్, సిద్దిపేట,సిరిసిల్ల మాత్రమే అభివృద్ధి చెందాయి

- గతంలో ముఖ్యమంత్రి, మంత్రులను ప్రజలు కలిసే అవకాశం లేదు
- జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
- మా భూములు మాగంటి గోపినాథ్ లాక్కునే ప్రయత్నం చేశారు - కమ్మ సామాజిక వర్గ నేతలు






**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంత్రి వాకిటి శ్రీహరి వెంగళరావు నగర్ డివిజన్ కళ్యాణ్ నగర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమ్మ సామాజిక వర్గ నాయకులతో భేటీ అయ్యారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అంటే సంపన్న ప్రాంతం అని భావించాం కానీ అందుకు భిన్నంగా ఉంది.బి.ఆర్.ఎస్ హయాంలో కేవలం గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలు మాత్రమే అభివృద్ధి అయ్యాయని విమర్శించారు.గతంలో ముఖ్యమంత్రులను, మంత్రులను కలిసే అవకాశం ప్రజలకు లేదు కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు అనునిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి పరుగులు పెడుతుందని కాంగ్రెస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమని, వెంగళరావు నగర్ డివిజన్ అభివృద్ధి బాధ్యత నేను, తుమ్మల నాగేశ్వరరావు తీసుకుంటాము అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఏం చేసిందో చెప్పకుండా సెంటిమెంట్ రాజకీయాలు చేసే ప్రయత్నం చేస్తుందని,గతంలో అనేక సందర్భాల్లో ఉపఎన్నిక వచ్చినప్పుడు బి.ఆర్.ఎస్ అభ్యర్థిని పెట్టిందన్నారు. ప్రజలు ఈ సారి బి.ఆర్.ఎస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని ప్రజల జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అందుకు నిదర్శనం సన్నబియ్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ లాంటి పథకాలు అమలు అమలు చేస్తుందని ప్రభుత్వ పథకాలు అమలు చేయటమేనన్నారు. కమ్మ సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అధికార దుర్వినియోగం చేస్తూ మాపై అక్రమ కేసులు బనాయించి మా భూములు లాక్కునే ప్రయత్నం చేసారు. కోర్టుకి వెళ్లి మేము మా భూములు సాధించుకున్నాం,ఈ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి బుద్ధి చెప్తాం.కాంగ్రెస్ పార్టీకి మా మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట దయానంద్, సరితమ్మ,రవికాంత్, వెంకటేశ్వర్లు,కిషోర్, రవి తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది

- రెండేళ్లలో కేసీఆర్ వస్తారు అనే కేటీఆర్ మాటలు అర్థరహితం
- ఫాంహౌస్ నుండే వస్తలేడు అధికారంలోకి ఎలా వస్తాడు
- పూర్తి ఐదేళ్లు ఆ తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఉంటుంది
- బిఆర్ఎస్ వాళ్ల కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- కేవలం కమిషన్ల కోసం కాళేశ్వరం పూర్తి చేశారు,కూలగొట్టారు
- SLBC లాంటి మిగతా ప్రాజెక్టులు ఆగిపోయాయి
- పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీనే ప్రజలు ఆదరిస్తారు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ డివిజన్,PJR టెంపుల్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. పేదల మేలు కోరే కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ "కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం పూర్తి చేశారు, కానీ రాష్ట్రంలో మరో పెద్ద ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు" అని గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఈ మూడు సంవత్సరాలు కాదు, రాబోయే ఐదేళ్లు కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. "పేరుకే జూబ్లీహిల్స్ కానీ ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారు. వారందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని చెప్పారు. అలాగే బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను వ్యంగ్యంగా ఎత్తిచూపుతూ, "కేటీఆర్ చెబుతున్నట్టు రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం మారుతుందట, కానీ కేసీఆర్ ఇప్పుడు ఫార్మ్‌హౌస్ లోకి వెళ్లి బయటకు రారు" అని వ్యాఖ్యానించారు. ప్రజలు,బుద్ధిజీవులు,మేధావులు ఆలోచన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు బాలు నాయక్,వేముల వీరేశం,పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



## పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**వెలుతురు న్యూస్ నవంబర్ 04:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు ఆయన పాఠశాల నిర్వహణ పరిశుభ్రత విద్యార్థుల హాజరు సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు మంగళవారం పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల భాగస్వామ్యంతో తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు అది ఒక సమగ్ర ప్రక్రియ అందులో ప్రధానోపాధ్యాయులు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి అలాగే విద్యా ప్రమాణాలు క్రమశిక్షణ పరిశుభ్రత విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి అని అన్నారు పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్ కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్ పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి అలాగే మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ పాఠశాల పీఎం శ్రీ పాఠశాల కావడంతో ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం పెంపొందుతుందని క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి కలెక్టర్ సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల కు సూచించారు భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు విద్యా ప్రమాణాలు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# రైతులు, ప్రజాప్రతినిధుల విజప్తి మేరకు, మక్కల దిగుబడి అధికంగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు పరిమితి ఎకరానికి 25 క్వింటాళ్లు పెంచి కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ ఎండిని ఆదేశించిన మంత్రి తుమ్మల

- జిన్నింగ్ మిల్లర్లు లేవనెత్తిన డిమాండ్స్ ను సీసీఐ సిఎండి కి వివరించిన మంత్రి తుమ్మల
- ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే పత్తి కొంటామనే నిబంధనను ఎత్తి వేయాలని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సీసీఐ సిఎండి కి సూచించిన మంత్రి తుమ్మల
- తేమ శాతం స్లాట్ బుకింగ్ పై పత్తి రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల
- రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల
- భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా భూమిలో పోషకాల శాతం తెలుస్తుంది - మంత్రి తుమ్మల
- రాష్ట్రవ్యాప్తంగా 1,55,000 భూసార పరీక్ష పత్రాల పంపిణీ
- జిల్లాకు ఒక మండలం చొప్పున 32 మండలాలలోని రైతులకు భూసార పరీక్ష పత్రాల పంపిణీ

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04:
ఈ సీజన్ లో మక్కల దిగుబడి ఎక్కువగా ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేయడంతో పాటు రైతులు, ప్రజా ప్రతినిధుల విజప్తి మేరకు మక్కల కొనుగోలు పరిమితిని ఎకరాకు18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని మార్క్ ఫెడ్ ఎండిని మంత్రి తుమ్మల ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మక్కల కొనుగోలు కోసం 214 కొనుగోలు సెంటర్లు ప్రతిపాదించగా, 125 సెంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన కొనుగోలు సెంటర్లను కూడా వెంటనే ప్రారంభించి, కొనుగోలు పరిమితిని 18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని అన్నారు. ఇప్పటివరకు 125 సెంటర్ల ద్వారా 23,131 మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందకపోయిన, మార్కెట్ లో రైతుకు మద్దతు ధర లభించక పోవడంతో,




మక్క రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వమే మక్కలను కొనుగోలు చేసేందుకు సిద్ధమయిందని ఈ సందర్బంగా మంత్రి అన్నారు. మొత్తం 2500 కోట్ల ఖర్చుతో మక్కలను కొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రిగారు తెలియచేశారు.

### జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై సీసీఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా తో ఫోన్ లో సంప్రదించిన మంత్రి తుమ్మల

జిన్నింగ్ మిల్లర్ల సమస్యలు మరియు పత్తి కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీసీఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా గారితో మంగళవారం రోజున ఫోన్ ద్వారా మాట్లాడారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అవలంబిస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3 అలాట్‌మెంట్ విధానం వలన కొనుగోళ్లు కొన్ని జిన్నింగ్ మిల్లులలో మాత్రమే జరుగుతున్నందున, అనేక జిన్నింగ్ మిల్లులు మూతపడే పరిస్థితులు నెలకొంటున్న దృష్ట్యా, అలాగే కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందుల కారణంగా రైతులు మరియు మిల్లుదారులు ఇబ్బందులు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సీసీఐ అధికారులకు తెలియజేసింది. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించబడకపోతే తేది 06-11-2025 గురువారం నుండి ప్రైవేట్ మరియు సిసిఐ పత్తి కొనుగోళ్లు నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది.
ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ - రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కనీస మద్దతు ధర (MSP) వద్ద కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగాలన్నారు. అందుకోసం సీసీఐ అవలంబిస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3 అలాట్‌మెంట్ ఎత్తివేయాలని మరియు అన్ని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లను రెండు రోజులలో ప్రారంభించాలని సీసీఐ సీఎండీ ని ఫోన్ ద్వారా మంత్రి కోరారు. దీనికి సీసీఐ సీఎండీ సానుకూలంగా స్పందించారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు ప్రక్రియలు సవ్యంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కి సూచించారు. రైతులు తేమ శాతం మరియు స్లాట్ బుకింగ్ వంటి అంశాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని మంత్రి సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా తేమశాతం 12 కు పైగా ఉంటుందని, దీనిని సీసీఐ వారు కొనకపోవడంతో, రైతులకు బహిరంగ మార్కెట్లో మంచి ధర రాకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. రైతులు సంవత్సరమంతా శ్రమించి పత్తి పండిస్తారు. కేవలం తేమ శాతం కారణంగా వారి పత్తి కొనకుండా వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా "ఎకరాకు 7 క్వింటాల వరకు మాత్రమే కొనుగోలు" అనే పరిమితి అభ్యంతరకరమని, ఈ నిబంధనను ఎత్తివేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన సవరణలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సిఎండి ని కోరారు. సీసీఐ కొత్త నిబంధనలు మరియు జిన్నింగ్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రులు బండి సంజయ్ మరియు కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలని మంత్రి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. "రైతాంగానికి సహాయం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే నమ్మకం నాకు ఉంది" అని మంత్రి గారు తెలిపారు.

### భూసార పరీక్ష పత్రాల పంపిణీ:

ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా, మంగళవారం రోజున జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు soil health & fertility స్కీం కింద భూసార పరీక్ష పత్రాల పంపిణీ (soil health card) కార్యక్రమాన్ని ప్రారంభించారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నుండి వచ్చిన రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందచేశారు. ఈ సందర్భముగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవడం వలన వారి భూములలో ఎంత శాతం పోషకాలు ఉన్నాయో తెలుస్తాయని, తద్వారా పంటల సాగుకు అనుకూలంగా ఎంత మోతాదులో ఎరువులు అవసరం అవుతుందో తెలుసుకునే వీలు కలుగుతుందని అన్నారు. భూసార పరీక్షలను చేయించుకోవడం ద్వారా ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన పెరిగి, ఎరువులపై రైతులు చేసే ఖర్చు తగ్గడమే కాకుండా భూమి యొక్క ఆరోగ్యం కూడా కాపాడినట్లు అవుతుందని తెలియజేసారు. ఈ సంవత్సరానికి గాను జిల్లాకు ఒక మండలం చొప్పున మొత్తం 32 మండలాలకు చెందిన రైతులకు ఈ భూసార పరీక్ష పత్రాలను అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొత్తం 155000 భూసార పరీక్ష పత్రాలను అందచేశామని, ఈ పత్రాలను ఉపయోగించుకొని 12 పారామీటర్స్ పైన మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష పత్ర ఫలితాల ద్వారా ఎరువులు వాడుకునే విధానం గురించి వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు తెలియజేస్తారని అన్నారు.
అదే విధంగా సాటిలైట్ టెక్నాలజీ తో మట్టి పరీక్షలు చేసే కంపెనీలు తో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు, అవి ఇంకా ప్రయోగ దశల్లో వున్నట్లు, ఆ టెక్నాలజీ అందుబాటులోకి రాగానే ఇక్కడ కూడా అదే పద్ధతిలో రాష్ట్ర మంతా ఒకే సారి మట్టి పరీక్షలు చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేశారు. అదే విధముగా నీటి వసతి కలిగిన ప్రతి రైతు వరి, పత్తి పంటల బదులు ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని, ఈ పంటల ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం మొక్కలు, డ్రిప్, అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కోకో, మిరియాలు, వక్క, సాగు చేయడం వలన ఒకే భూమిలో ఎక్కువ రకాలైన పంటల సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరక్టర్ బి. గోపి, ఉద్యాన శాఖ డైరక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, మార్కెటింగ్ శాఖ డైరక్టర్ శ్రీమతి లక్ష్మి బాయి, మరియు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ ఉన్నత్తాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

విజయవాడ,నవంబర్ 4( వెలుతురు):
మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

## సిగాచీ ఉల్లంఘనలపై హైకోర్టులో కేసు

- కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారన్న కోర్టు

హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల ఘటనపై కలపాల బాబూరావు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సిగాచీ పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం కూడా ఇవ్వలేదని, ఎన్నో ఉల్లంఘనలు జరిగినట్టు దర్యాప్తులో తేలిందని వివరించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీ ఎండీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మృతులు, బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. నిపుణుల కమిటీ నివేదికను విశ్లేషిస్తున్నామని అదనపు అడ్వొకేట్ జనర్ రజనీకాంత్ తెలిపారు. 192 మంది ప్రత్యక్ష సాక్షుల నుంచి పోలీసులు వాంగ్మూలం సేకరించారు. సిగాచీ కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ సైతం ప్రమాదంలో చనిపోయారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకోనున్నారు' అని కోర్టుకు తెలిపారు. బాధితులకు రూ.కోటి పరిహారం ఎప్పుడు చెల్లిస్తారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షలు చెల్లించామని, కంపెనీ నుంచి మిగతా డబ్బులు వచ్చేలా చూస్తున్నామని ఏఏజీ వివరణ ఇచ్చారు. రెండు వారాల్లో సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఏఏజీని హైకోర్టు ఆదేశించింది.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

- సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు
- కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు

హైదరాబాద్,నవంబర్ 4( వెలుతురు):
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

- తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం
- ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత

అమరావతి,నవంబర్4( వెలుతురు):
రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం. పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప




విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

- న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి

న్యూఢిల్లీ,నవంబర్ 4( వెలుతురు):
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్-2.. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను బిహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించి పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారంలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ లోని ఎలంకాలని లో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..





జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తున్న ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్. నవీన్ యాదవ్ విద్యావంతుడు స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే మనిషి జూబ్లీహిల్స్ అభివృద్ధికి పని చేస్తారని నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరిన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలను , వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్ ..

## శ్రీనగర్ కాలనీ లోని జీహెచ్ఎంసీ పార్క్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: మంగళవారం శ్రీనగర్ కాలనీ లోని జీహెచ్ఎంసీ పార్క్ లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. రాబోయే రోజుల్లో నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలను ఓటర్లకు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... నిరంతరం జూబ్లీహిల్స్ ఓటర్లకు అందుబాటులో ఉండే నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బూత్ సమావేశాలు - బూత్ నం. 362 & 363

- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్





జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రభాత్ నగర్‌లో బూత్ నం. 362 మరియు 363 సమావేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలను జూబ్లీహిల్స్ మైనారిటీస్ చైర్మన్ సుల్తాన్ భాయ్ ఆతిథ్యం వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు (ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జ్), జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సూర్య శేఖర్, స్మిత్ విజయరెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సమావేశంలో బూత్ స్థాయి కార్యకర్తలను బలపరచడం, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా వివరించడం, ముఖ్యంగా పేదల మరియు మహిళల సంక్షేమం కోసం గత 22 నెలలుగా ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా చేపట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరేలా మేమంతా కలసి కృషి చేస్తున్నామని ఈ సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ శ్రేణులంతా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయానికి ఏకమై పని చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా మధుర నగర్లో నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

ప్రచారంలో భాగంగా ప్రజల దగ్గరికి వెళ్లి అప్యాయంగా వారిని పలుకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో ఓటు వేయాలని కోరారు

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి 11 తేదీన జరిగే పోలింగ్ లో బ్యాలెట్ లో సీరియల్ 2 వద్ద ఉన్న హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరారు








జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఓటమి భయంతో బి.ఆర్.ఎస్ పార్టీ ఫేక్ సర్వేలను ప్రచారం చేస్తుంది సోషల్ మీడియాను హస్తంగా చేసుకొని అబద్ధపు ప్రచారాలు ఎన్ని చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మరు కల్లబొల్లి మాటలకు ఇంకెన్నాళ్ళు చెప్తారు కేటీఆర్ అంటూ విమర్శించారు జూబ్లీహిల్స్ లో 80% ప్రజలు రోజు కష్టపడితే తప్ప జీవనం కొనసాగించలేని పరిస్థితి ఉంది 3 పర్యాయాలు బి.ఆర్.ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు అవకాశం ఇచ్చిన ఇక్కడ అభివృద్ధి శూన్యం ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే అని విశ్వసిస్తున్నారు రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ వరి వేస్తే ఉరి అన్నారు.... కాంగ్రెస్ వరి వేస్తే సిరి అన్నాము రైతు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తుంది గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రేషన్ కార్డుల ద్వారా పేదప్రజలకు సన్నబియ్యం అందిస్తుంది సన్నబియ్యం ఇచ్చిన క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది మేము ఇస్తున్నాం అని చెప్పేవాళ్ళు దేశంలోని మిగితా రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం అమలు చేయడం లేదు?? ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు 11వ తారీఖున జరిగే పోలింగ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ దొండపాటి వేంకటేశ్వర్ రావు,కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, వెంగళరావునగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగార్జున్ రెడ్డి, వెంగళరావునగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేంద్రప్రసాద్, చిలకల వెంకటేశ్వరరావు, సోమ వినయ్, రేఖ తదితరులు పాల్గొన్నారు

# మంచి మెజార్టీతో జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం

- మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరికలు



హైదరాబాద్ వెలుతురు నవంబర్ 04: మంచి మెజార్టీతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్‌నగర్ డివిజన్‌లోని ఓమ్ నగర్ చర్చి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గడచిన 23 నెలల్లో చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని చేకూర్చిపెడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మంచి మెజార్టీతో విజయం తథ్యమని అన్నారు. ఇప్పటికే ఈ డివిజన్‌లో పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. త్వరలో మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని అన్నారు. పదేళ్లలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డుకూడా ఇవ్వలేని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 22 నెలల్లోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అర్హులైన 14వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, అలాగే సుమారు 8వేల మంది పేర్లను కార్డులలో చేర్పించామని అన్నారు.

## ఎర్రగడ్డలో రెసిడెన్షియల్ కాలనీ మధ్యలో ప్రైవేటు స్మశానం ఏర్పాటు చేయడం పూర్తిగా అవివేకం, అమానుష చర్య

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు




జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: ఎర్రగడ్డలో రెసిడెన్షియల్ కాలనీ మధ్యలో ప్రైవేటు స్మశానం ఏర్పాటు చేయడం పూర్తిగా అవివేకం, అమానుష చర్య అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని కల్పతరువు రెసిడెన్సీ క్లబ్ హౌస్, మల్టీపర్పస్ హాల్ లో సమావేశంలో రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం ప్రజల భావోద్వేగాలను దుర్వినియోగం చేయడమే. మిలిటరీ భూముల మీద కూడా దృష్టి పెట్టకుండా అనుమతులు ఇవ్వడం తీవ్రమైన తప్పు. హైదరాబాద్ అభివృద్ధికి పునాదులు వాజ్పేయి గారు నేతృత్వంలోని NDA ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో వేసారు. గచ్చిబౌలి స్టేడియం, సైబర్ సిటీ వంటి ప్రాజెక్టులు అప్పటి విజన్ ఫలితం. తరువాతి ప్రభుత్వాలు దాన్ని కొనసాగించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వాలు ఆ క్రెడిట్ మొత్తం తమదేనని చెప్పడం తప్పుడు భావన. ఎర్రగడ్డ సహా అనేక కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, మాన్‌హోల్స్, స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా దారుణ స్థితిలో ఉన్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే ఫ్లడింగ్, మాన్‌హోల్ మూతలు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారాయి. మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరం. రాత్రి 9:30 తర్వాత లౌడ్ మ్యూజిక్, డీజే వంటి కార్యక్రమాలు నిషేధం ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఆ నియమాలు అమలు కావడం లేదు. పోలీసు శాఖ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ పాలనలో అవకాశాలు పొందినా, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయి. ఇప్పుడు ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలి. గత 12 సంవత్సరాలుగా మోదీ గారి నేతృత్వంలో అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వం కొనసాగుతోంది. యూపీఏ ప్రభుత్వ కాలంలో 2జీ, 3జీ, హెలికాప్టర్ scams వంటి భారీ అవినీతి జరిగినది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ దీపక్ రెడ్డి సామాజిక, రాజకీయ మరియు ప్రజా జీవితంలో విశాల అనుభవం కలిగిన వ్యక్తి. ఆయన ప్రజలతో నేరుగా మమేకమై ఉండే నాయకుడు. ఎప్పుడైనా ప్రజలు పిలిస్తే వెంటనే స్పందించే స్వభావం కలిగిన అభ్యర్థి. మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి. బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి. మీ ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైనది అందరూ ఓటు హక్కును వినియోగించాలి. "ముందు ఓటు అనే భావంతో ఓటు వేయండి. ఓటింగ్ శాతం పెంచి ప్రజాస్వామ్యాన్ని బలపరచండి. రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారు. ఇప్పుడు మార్పు కోసం సమయం వచ్చింది. జూబ్లీహిల్స్ నుంచి ఆ మార్పు ప్రారంభమవ్వాలి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కీలక పరిణామం

- బిజెపికి మద్దతుగా జనసేన
- ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొనే అవకాశం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయిన జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్



జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి జనసేన పార్టీ మద్దతు ప్రకటించింది. జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో భేటీ అయి బిజెపికి పూర్తి మద్దతు ప్రకటించారు. రెండు పార్టీల నాయకులు రేపు జాయింట్ ప్రెస్ మీట్ నిర్వహించి తమ భవిష్యత్ కార్యాచరణను వివరించనున్నారు. హైదరాబాద్ లోని సాగర్ సొసైటీలో జరిగిన ఈ భేటీలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తోపాటు పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తో పాటు రెండు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీ జనసేన అధ్యక్షులు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జరిగినట్టు నాయకులు తెలిపారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాట శ్రీనివాస్ గౌడ్





జూబ్లీహిల్స్ వెలుతురు నవంబర్ 04: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ కి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – "ప్రజల అభివృద్ధి, న్యాయం, సంక్షేమం కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని పేర్కొన్నారు.

# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.




# దుల్కర్ సల్మాన్..కాంత మూవీ


మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.




# పిఠాపురంలో..అలా మొదలయ్యింది



తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.



# కిరణ్ లో చిరంజీవి కనిపిస్తున్నారు : బండ్ల గణేష్



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 4 :**
K- Ramp మూవీ సక్సెస్ మీట్ లో యంగ్ హీరో కిరణ్ అబ్బ వరాన్ని నిర్మాత బండ్ల గణేష్ ఆకాశానికి ఎత్తారు. ఒక హిట్టు పడగానే లూజ్ పాయింట్లు వేసుకుని వాట్సప్ అనే హీరోలు ఉన్నారు. కానీ కిరణ్ అబ్బవరం చాలా సింపుల్ గా ఉంటారు. అతనిలో నాకు చిరంజీవి కనిపిస్తున్నారు. హిట్ పడగానే లోకేష్ కనకరాజ్ ఎస్ ఎస్ రాజమౌళి కావాలని హీరోలున్నారు. కిరణ్ మాత్రం ఆరు సినిమాలకు కొత్త డైరెక్టర్లకు అవకాశం ఇచ్చారు. కిరణ్ ను చూసి నేర్చుకోవాలి. కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలి. రియల్ హీరో అంటూ కిరణ్ ను ప్రశంసలతో ముంచేత్తారు.






# మణిపూర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉంది

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- మణిపూర్ లో అత్యంత వెనుకబడిన నోనీ జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర పథకాల అమలు, నోనీ జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై అధికారులతో సమీక్ష
- కేంద్ర పథకాలు లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరిన కేంద్ర మంత్రి
- జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎదురువుతున్న సవాళ్లను కేంద్ర మంత్రికి విన్నవించిన అధికారులు
- మణిపూర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని ఉద్ఘాటించిన కేంద్ర మంత్రి





**మణిపూర్ వెలుతురు నవంబర్ 04:**
మూడు రోజుల మణిపూర్ రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం రోజున నోనీ జిల్లాలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని సందర్శించారు. మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నగరాన్ని అస్సాం ద్వారా భారత రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే జిరిబామ్–ఇంఫాల్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులో ఈ రైల్వే బ్రిడ్జి ఒకటి. వాస్తవానికి ఈ రైల్వే లేన్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయ అంచనా రూ.21,885 కోట్లు. ఈ రైల్వే లేన్ కు ప్రధాన ఆకర్షణ ఈ ఎత్తైన రైల్వే బ్రిడ్జి (Bridge). సుమారు ?650 కోట్లు వ్యయంతో 703 మీటర్ల పొడవున 7 పిల్లర్లతో ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ఇందులో 2 పిల్లర్లు 141 మీటర్ల ఎత్తు కలిగి ఉండటం ప్రపంచ రికార్డు అని మణిపూర్ అధికారులు చెప్పారు. ఇక జిరిబామ్ – ఇంఫాల్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ విషయానికొస్తే.... 110 కి.మీల మేరకు నిర్మిస్తున్న ఈ రైల్వే లేన్ పనుల్లో భాగంగా ఏకంగా 55 సొరంగ (టన్నెల్స్) మార్గాలను నిర్మిస్తున్నారు. వీటి పొడవు 66 కి.మీలు. అందులో 10.25 కిలోమీటర్ల పొడవైన సొరంగం కూడా ఒకటి నిర్మాణంలో ఉంది. ఈ నిర్మాణం పూర్తయితే దేశంలోనే అతి పొడవైన రైల్వే సొరంగాల్లో కూడా ఒకటి కానుంది.





వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఈ రైల్వే లేన్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని ఆద్యంతం పరిశీలించారు. దాదాపు అర కిలోమీటర్ మేరకు నడిచి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోయినా, ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నా వాటన్నింటినీ అధిగమిస్తూ నిర్ణీత సమయంలో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కష్టపడుతున్న అధికారులను, ఇంజనీరింగ్ సిబ్బందిని కేంద్ర మంత్రి అభినందించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక మణిపూర్ రాష్ట్రం భారత రైల్వే పటంలో స్థిరమైన చోటు సంపాదిస్తుందనే నమ్మకాన్ని బండి సంజయ్ వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలకు, రవాణా సదుపాయాలకు, వర్షాకాల ఆటంకాలను అధిగమించడానికి ఈ రైల్వే లేన్ ఎంతగానో ఉపయోగపడనుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, అకుంఠిత దీక్షకు ఇది తార్కాణంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదన్నారు. భారతదేశంలోని మారుమూల గ్రామాల్లో, కొండ కోనల్లో నివసించే చిట్టచివరి ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలనే మహోన్నత ఆశయంతో పాలన కొనసాగుతోందనడానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉదయం ఇంపాల్ నుండి హెలికాప్టర్ లో నోనె జిల్లాకు చేరుకుని జిల్లాలో అమలవుతున్న కేంద్ర సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమీక్షించారు. కలెక్టర్ శరత్ చంద్ర, జిల్లా ఎస్పీతోపాటు తమెంగ్‌లాంగ్ జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఈ సమీక్షా సమావేశంలో పాల్గొని పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను, అవరోధాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని వివరిస్తూ... వాటిని పూర్తి చేసే క్రమంలోనూ ఎదురవుతున్న సవాళ్లను వివరించారు. 2016 నోనీ జిల్లా ఏర్పాటైనప్పటికీ... ఇప్పటికీ జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రి లేదని, జిల్లా కోర్టు ఏర్పాటు కాలేదని, స్కూళ్లు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయల కొరత తీవ్రంగా ఉందని, చాలా స్కూళ్లకు టీచర్లు లేరని, 59 వేల జనాభాకు 13 మంది మాత్రమే డాక్టర్లు ఉన్నారని తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారంలో కేంద్ర సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మణిపూర్ అభివృద్ధి కోసం కేంద్రం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని చెప్పారు. అధికారులు మరింత కష్టపడి పనిచేయాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపాదనలు రూపొందించి పంపాలని, కేంద్ర పెద్దలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. సమీక్ష అనంతరం కేంద్ర మంత్రి ప్రజా ప్రతినిధులు, స్వయంసహాయక సంఘాలు (SHGs), స్థానిక నాయకులతో భేటీ అయ్యారు. వివిధ సమస్యలను విన్నవిస్తూ వారు ఇచ్చిన వినతి పత్రాలను తీసుకుని వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తానని చెప్పారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాకకు గుర్తుగా మొక్కను నాటించారు. మరోవైపు నోనీ జిల్లా ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సైతం కేంద్ర మంత్రి సందర్శించి... నిర్వాహకులతో మాట్లాడారు.

## బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

- కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ
- ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం



**కోల్‌కతా,నవంబర్ 4( వెలుతురు):**
బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారంనాడు విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ ప్రక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ ప్రక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

## ఎపికి మరోమారు వర్ష సూచన

**అమరావతి,నవంబర్ 4( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో బుధవారం కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని సూచించారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com